# అనుబంధం

కదలని సరస్సు

వదలలేదు. .

పొదరిళ్లను,

ఎగిరే పక్షుల

ప్రతిబింబాలను.

ముడుతలు లేని

వదనాన్ని తడితే,

వలయాలతో-

వణికిపోతుంది.

తీరాన్ని మోదే

సముద్రం-

తన బింబాన్నేకాదు

తారల వెలుగునూ

పట్టించుకోదు!

తరతరాలుగా

మరమ్మత్తులెరుగని

మరపడవలను

గమ్మత్తుగా దాస్తుంది.

30.09.95